# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 16 | డిసెంబర్ | 2024 | పేజీలు : 16


## మీరేనా! మేము ఆడించగలం



చిన్నారిని ఎత్తుకొని ఆడిస్తున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్

2 లో

# బాబోయ్ చలి



- పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఇబ్బందులు పడుతున్న జనాలు
- మూడు రోజులుగా పెరిగిన చలి తీవ్రత
- స్వెట్టర్లకు పెరిగిన గిరాకీ

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 15, ఉమ్మడి జిల్లాలో గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టిన చలి గత మూడు రోజులుగా వణికిస్తుంది. మెల్లగా పగటి ఉష్ణోగ్రతలు కూడా తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరుగుతుంది. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. రాత్రుల సమయాల్లో చలికి తట్టుకోలేక ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. పట్టణం, గ్రామం అనే తేడా లేకుండా ప్రజలు చలికి వణికిపోతూ ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జామున చలి తీవ్రత మరి ఎక్కువగా ఉంటుంది. ఉదయం 9 దాటిన గాని చలి తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు.రాత్రి 8 గంటలు దా టితే జన సంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి తో పాటు మంచు కూడా కురుస్తోంది. రాత్రి వేళ్లలో చలి ప్రభా వం మరింత కనిపిస్తుంది. చలి తీవ్రత పెరగడంతో రకరకాల వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని మిగతా 2లో..

## ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

పరీక్షా కేంద్రాల తనిఖీ

5 లో



## మేడారంలో సండే సందడి

వేలాదిగా తరలివచ్చిన భక్తులు

2 లో



## నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులు



2 లో

## మొక్కుబడిగా మంత్రుల పర్యటన



5 లో

ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల మీద ఉన్న శ్రద్ధ పనులపై లేదు

ఇద్దరు మంత్రులు భూపాలపల్లికి వస్తే కనీస సమీక్ష చేసే పరిస్థితి లేదు

వట్టి చేతులతో వచ్చి, గట్టి మాటలు మాట్లాడారు

విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



# సాయిబాబా దేవాలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఆలయ ప్రాంగణంలో మహా అన్నదానం**



గణపురం రూరల్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో ఆదివారం ఘనంగా దత్త జయంతి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వినయ్ గణపతి పూజ అనంతరం రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే ఆలయ ధర్మకర్త గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమాన్ని కసిరెడ్డి సురేందర్ రెడ్డి రజిత దంపతులు గణపురం వాస్తవ్యులు పోగల్ల కరుణాకర్ రెడ్డి స్వప్న స్వప్న దంపతులు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దంపతులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఘనంగా సన్మానించారు.

# సుబ్బక్కపల్లి గ్రామంలో బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక



టేకుమట్ల డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు ఆధ్వర్యంలో సుబ్బక్కపల్లి గ్రామంలో బూత్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ అధ్యక్షుడిగా బొడ్డు రాజేందర్, కార్యదర్శిగా ఆనందపు ప్రభాకర్, ఉపాధ్యక్షుడి గా రాసమల్ల సాంబమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ ఎన్నికకు అధికారిగా శక్తి కేంద్ర ఇంచార్జ్ నాంసాని రమేష్ వ్యవహరించి బూత్ అధ్యక్షుడికి ఎన్నిక పత్రం అందజేశారు . బూత్ కమిటీ ఎన్నికకు పరిశీలకుడిగా వ్యవహరించిన సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ మాట్లాడుతూ కార్యకర్తలందరూ బేదాభిప్రాయాలకు తావివ్వకుండా సమిష్టిగా పనిచేసి పార్టీ ఎదుగుదలకు కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు శక్తి కేంద్ర ఇన్చార్జి నంసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ చలి

మొదటి పేజీ తరువాయి..

వైద్యులు పేర్కొంటున్నారు. చర్మం పొడి బారి పోవడం , దురద సమస్యలు వేధించ అవకాశాలు ఉన్నాయన్నారు. వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు జాగ్రతగా ఉండాలన్నారు. అయితే ప్రజలు చలి నుంచి ఉపశమనం పొందేందుకు మంటలు వేసుకుంటున్నారు. వివిధ పనులకు వెళ్లే వారు ఉన్ని దుస్తువులు ధరించి విధులకు హాజరవుతున్నారు. పగలు , రాత్రి అనే తేడా లేకండా ప్రజలు వెచ్చని దస్తులను ధరించి బయటకు వెళ్తున్నా రు. పగలంతా ఎండలోనే కాలక్షేపం చేస్తున్నారు. వ్యవసాయ పనులకు, పొలాలకు వెళ్లేందుకు ఉదయం సమయంలో జంకుతున్నారు. పగలు , రాత్రి తేడా లేకుండా ప్రజలు చలి నుంచి రక్షణ పొందేందుకు రక్షణగా స్వెట్టర్లు ధరిస్తున్నారు.

## స్వెట్టర్లకు భలే గిరాకీ...

చలి తీవ్రత పెరుగుతుండడంతో పట్టణంతో పాటు ఆయా మండల కేం



ద్రాల్లో వెలిసిన స్వెట్టర్ల దుకాణాల్లో గిరాకీ పెరిగింది. నిన్న మొన్నటి వరకు చలి లేకపోవడంతో వెలవెలబో యిన దుకాణాలు ప్రస్తుతం జనా లతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి. చలి తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు జనాలు వాటిని కొనుగోలు చేస్తున్నారు. అయితే చిన్న పిల్లలు, వృద్ధులు, ఆస్తమా తదితర వ్యాధి గ్రస్తులు చలి సమయంలో బయటకు రాకుండా జాగ్రత్త పడాలని వైద్యులు సూచిస్తున్నారు.



# మేడారంలో సండే సందడి

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**



తాడ్వాయి డిసెంబర్ 15మేజర్ న్యూస్ సూర్య : మేడారం సమ్మక్క ఎల్లమ్మ సారలమ్మ వనదేవతలను వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి గద్దల వద్దకు చేరుకొని తల్లులకు నూతన వస్త్రాలు పసుపు, కుంకుమ, పూలు,పండ్లు, కొబ్బరికాయలు,బెల్లం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మ్యూజియం, సారలమ్మ గుడి, చిలుకల గట్టు తదితర ప్రాంతాలను కలియతీరుగారు. వనదేవతలకు కోళ్ల ను, మేకలను నైవేద్యంగా సమర్పించారు.అనంతరం వంట వార్పు చేసి ఉల్లాసంగా గడిపారు.

# మీరేనా! మేము ఆడించగలం

**చిన్నారిని ఎత్తుకొని ఆడిస్తున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్**

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగు తున్న సందర్భంగా తక్షశిల సెంటర్లో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకున్నది. గ్రూప్ 2 పరీక్ష రాసే ఒక మహిళ తన చిన్నారిని పరీక్ష హాల్లోకి తీసుకువెళ్లడానికి వీలు లేకపోవడంతో మేము న్నామంటూ అక్కడే డ్యూటీలో ఉన్న టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, తన సిబ్బంది కలిసి ఆ పాపను తమ చేతుల్లోకి తీసుకున్నారు. అనంతరం పాప తల్లి నిర్భయంగా గ్రూప్ 2 పరీక్ష రాయడానికి వెళ్ళింది. ఆ మాతృమూర్తి పరీక్ష రాసి వచ్చేంతవరకు ఈ పాపను మహిళా పోలీసులు, సీఐ పెండ్యాల దేవేందర్ ఆడించారు. ఈ సంఘటన చూసి అక్కడున్న ప్రజలు టౌన్ పోలీసులను అభినందించారు.

# నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారులు



వెంకటాపురంనూగూరు డిసెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్: ఫైనాన్స్. ఈ పేరు వింటేనే ప్రజలుబెంబేలెత్తుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు అధిక వడ్డీకి అప్పు ఇస్తూ.. ఆస్తులు తాకట్టు పెట్టుకుంటున్నారు. ఆ అప్పు చెల్లించలేని పక్షంలో తాకట్టు పెట్టిన ఆస్తులను జప్తు చేసుకుంటున్నారు. జిల్లాలో ప్రైవేట్, డైలీ ఫైనాన్స్ మాఫియాగా మారాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలను పిప్పి చేస్తున్నాయి. ఫైనాన్స్ సంస్థలకు అనుమతి అటుంచితే.. అదుపు లేని వడ్డీతో అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. వీరి బారిన పడుతున్న పేదలు ఇళ్లు, భూములు గుల్ల చేసుకుంటున్నా రు. అక్రమ వ్యాపారాన్ని నియంత్రించాల్సిన అధికారులు వ్యాపారులకే వత్తాసు పలుకుతుం డడంపై అనుమానాలకు తావిస్తోంది. ఇలా అధిక వడ్డీలు వసూలు చేసేక్రమంలో పలువురి మరణానికి కారణమైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రు మలుగు జిల్లా వెంకటాపురం మండలం వ్యాప్తంగా పలువురు ప్రైవేట్ ఫైనాన్స్ నిర్వహిస్తూ.. పేదల కష్టార్జితాన్ని లాగేసుకుంటున్నారు.

## రూ.కోట్ల పైమాట

మండలంలో ప్రతిరోజూ రూ కోట్లమేర ప్రైవేట్, గిరిగిరి, డైలీ వ్యాపారం సాగుతున్నట్లు సమాచారం. చాలామంది రూ.10వేలు మొదలు.. రూ.50లక్షల వరకూ అప్పు ఇస్తున్నారు. ముందుగానే రూ.10 నుంచి రూ.15 వడ్డీని పట్టుకుంటున్నారు. (రూ.వెయ్యి అప్పుగా తీసుకుంటే రూ.150 పట్టుకుని రూ.850 ఇస్తారు) ఇందుకు ఖాళీ చెక్కులు, ప్రామిసరీనోట్లు, తెల్లకాగితాలపై సంతకాలు తీసుకుంటున్నారు. బాధితుడు సకాలంలో అప్పు చెల్లించినా.. కాగితాలు ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నట్లు సమాచారం. మరికొందరు భూములను తాకట్టు పెట్టుకుని దాని విలువలో 40 నుంచి 60 శాతం అప్పు ఇస్తున్నారు. అనివార్య కారణాలతో ఆలస్యమైతే.. అప్పుఇచ్చే సమయంలో రాయించుకున్న కాగితాల ప్రకారం.. యజమానికి సమాచారం ఇవ్వకుండానే అమ్ముకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఆస్తిని హామీగా ఉంచితే 9 శాతం, హామీ లేకపోతే 12శాతం వడ్డీ తీసుకునే అవకాశం ఉంది. కానీ.. మండలంలో మాత్రం 40 నుంచి 45 శాతం వసూలు చేస్తున్నారంటే వ్యాపారుల అక్రమార్జన ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. భూములు తాకట్టు పెట్టుకుని అప్పు ఇచ్చేవారు మండలంలోనే 30మంది, ప్రైవేట్ ఫైనాన్సు, డైలీ, గిరిగిరి ఫైనాన్షియర్లు 70 మంది వరకూ ఉన్నారు.

## నిర్లక్ష్య ఫలితం..?

అప్పు తీసుకునే వ్యక్తినుంచి ఖాళీ ప్రామిసరీ నోట్లు, చెక్కులు తీసుకోవడం చట్టరీత్యా నేరం. దీనిపై ఫిర్యాదు చేస్తే పోలీసులు నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. అయితే పోలీసుల తో బాధితులకు న్యాయం జరగడం లేదు. ఒకవేళ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా.చిన్నచిన్న కేసులు పెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో చిరువ్యాపారులు, మధ్యతరగతి ప్రజలు ఫిర్యాదు చేయాలంటే జంకుతున్నారు.

## ఆదాయపన్ను శాఖ ఏం చేస్తోంది..?

నిబంధనల ప్రకారం చేబదులుగా అప్పు ఇస్తే అనుమతి అవసరం లేదు. వ్యాపారంగా చేస్తే మాత్రం లైసెన్స్ ఉండాలి. కానీ.. మండలవ్యాప్తంగా అప్పు ఇస్తున్న ఫైనాన్స్ సంస్థలు ఎలాంటి అనుమతి లేకున్నా.ఆదాయపన్నుశాఖ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కోట్లాది రూపాయల లావాదేవీలు జరుగుతున్నా.ఐటీ శాఖ ఎందుకు పట్టించుకోవడం లేదో అంతుచిక్కని ప్రశ్నగామారింది. గతంలో ఆదాయపన్ను శాఖ అధికారులు రిజిస్ట్రేషన్శాఖ నుంచి అధికంగా భూములు కొనుగోలు చేస్తున్న సమాచారం సేకరిస్తుండగా.ఓ వ్యక్తి కరీంనగర్ మండలంలో రూ. కోట్లు పెట్టి భూమి కొనుగోలు చేశాడని తెలిసి అవాక్కయ్యారు. కోట్ల రూపాయలు డైలీ, గిరిగిరి ఫైనాన్సు నడిపిస్తున్నవారిలో 95 శాతంమంది కనీసం రూ.లక్ష కూడా ఆదాయపన్ను చెల్లించడం లేదని సమాచారం.

# గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### గ్రూప్ 2 పరీక్షలకు 11,310 అభ్యర్థుల కు మొదటి పేపర్ కు 5,275,రెండవ పేపర్ కు 5,245 మంది అభ్యర్థులు హాజరు

వరంగల్ ప్రతినిధి డిసెంబర్15 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఆదివారం ప్రారంభమైన గ్రూప్ 2 మొదటి, రెండవ పేపర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.టిజిపిఎస్సి ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. వరంగల్లోని రెడ్డిపాలెం ఇంఫాన్ట్ జీసస్ పాఠశాలలో నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్నీ కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష నిర్వహణ గదులను,వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు పరిశీలించారు.పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా





పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మండపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగిన గ్రూప్ 2 పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 11,310 అభ్యర్థులకు గాను 5,275 మంది 46.64 శాతం హాజరు,6,035 మంది అభ్యర్థులు గైర్హాజరు, మధ్యాహ్నం గ్రూప్ 2 రెండవ పరీక్షకు 11,310 మంది అభ్యర్థులకు గాను 5,245 మంది 46.37 శాతం అభ్యర్థులు హాజరు, 6,065 అభ్యర్థులు గైరుహాజరైనారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి,పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్,కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వప్రసాద్ ,పరీక్షల కేంద్ర పర్యవేక్షకులు తదితరులు ఉన్నారు.

## పోలోజు యుగంధర్ శర్మకు దక్కిన జాతీయ దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు

### తమిళనాడు లోని పాండిచ్చేరిలో అవార్డు అందుకున్న శర్మ



వర్ధన్నపేట,15డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య): ప్రముఖ పురోహితులు, వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మకు అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ స్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు–2024 దక్కింది.ఆదివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలో భారతీయ ఆధ్యాత్మిక,వైధిక జ్యోతిష్యం, వాస్తు అవైచి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, వాస్తు జ్యోతిష్యుల 3వ అంతర్జాతీయ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణానికి చెందిన ప్రముఖ పురోహితులు,వాస్తు జ్యోతిష్యులు పోలోజు యుగంధర్ శర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పురోహితులు,వాస్తు జ్యోతిష్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పురోహితుల సంఘం అధ్యక్షులు డాక్టర్ కె కృష్ణమూర్తి చేతుల మీదుగా యుగంధర్ శర్మ జాతీయ స్థాయి దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు–2024ను అందుకున్నారు.అనంతరం అవార్డు గ్రహీత యుగంధర్ శర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో దైవ జ్యోతిష్య వాస్తు అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందని,ఈ అవార్డు తనపై ఆధ్యాత్మికత,వాస్తు జ్యోతిష్యం పై మరింత బాధ్యతను పెంచిందన్నారు.తనకు ఈ అవార్డు ప్రకటించిన సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం

### దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి



వర్ధన్నపేట,15డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యం అవుతుందని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి ఆశాభావం వ్యక్తం చేశారు.ఆదివారం మండల కేంద్రంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ముఖ్య అతిధిగా కుమారస్వామి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కు కట్టుబడి ఉందని స్వయంగా ప్రకటించడం ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ సభలు సమావేశాలు పెట్టిన కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది నాయకులకు చెంపపెట్టు అని అన్నారు.ఎన్నో ఏళ్ళుగా పరిష్కారం కాని సమస్యలు నేడు సీఎం రేవంత్ రెడ్డి ఏడాది పాలనలోనే పరిష్కారం దిశగా సాగుతున్నాయని ఈ ఘనత కేవలం సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుల గణన,ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ అనుకూలంగా ప్రకటన చేయడం సంతోషకరమని అన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్15 మేజర్ న్యూస్(సూర్య): డిసెంబర్ 16వ తేదీన (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఓ ప్రకటన లో తెలిపారు.



## వెంకటాపురం లో శివ స్వాముల దీక్ష ఇరుముడి

వెంకటాపురం నూగూరు, డిసెంబర్ 15 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం ఉదయం శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి దీక్షలో ఉన్న శివ స్వాములను ఇరుముడితో సాగనంపారు. ఈ సందర్భంగా దేవాలయం లో అధికసంఖ్యలో భక్తులు వచ్చి శివ స్వాముల ఇరుముడి కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. శివ స్వాముల కన్య స్వాములు కూసం మహేష్ కూసం పెద్ద మహేష్ గురుస్వామి అయిన రాజేంద్రప్రసాద్ స్వామి సత్యనారాయణ స్వామి సూరి స్వామి శివ స్వాములకు స్వామి వారి నామ స్మరణలతో ఇరుముడి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది.



## మంత్రి పదవికి అర్హతలు ఉన్న ఎమ్మెల్యే రేవూరి

### ఆత్మకూరు పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు



ఆత్మకూర్, డిసెంబర్ 15, (సూర్య న్యూస్): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంత్రి పదవికి అర్హతలు ఉన్న వ్యక్తి అని, సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఏరుకొండ రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నారాౕ షరీఫ్ లో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి మంత్రి పదవి రావాలని పూజలు చేశారు. సీనియర్ నాయకుడు, వివాదరహితుడు,అభివృద్ధి ప్రదాత పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మంత్రి



పదవి ఇవ్వడం సముచితమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి మంత్రి పదవి అవకాశం కల్పించాలని రవీందర్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సన్నీ, నవీన్ గౌడ్, మహమ్మద్ ఖలీమ్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ గుడి అభివృద్ధికి కృషి

### మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): రేణుక ఎల్లమ్మ దేవాలయ అభివృద్ధికి సహకరిస్తానని మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.ఆదివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామంలో నిర్వహిస్తున్న కంతమేశ్వర స్వామి రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండేలా ఆ ఎల్లమ్మ తల్లీ ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామస్తులకు ఎల్లమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు అందజేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ యాదగిరి,పోగుల సారంగపాణి, మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,బ్లాల్ కాంగ్రెస్ ఇంచార్జ నాగరబోయిన శ్రీరాములు,కుల పెద్దలు వడ్లకొండ అంజయ్య,బూరు వెంకటయ్య, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.







### అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు

## దుప్పట్లు స్వెటర్స్ పంపిణీ

### ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరునాగారం. డిసెంబర్ 15.మేజర్ న్యూస్ సూర్య: అటవీ గ్రామాల గుత్తి కోయ ప్రజలకు 300దుప్పట్లు220. స్వెటర్స్ .100 మఫ్లర్స్ పీపుల్ హెల్పింగ్ 0 చిల్డ్రన్స్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం సీఐ అనుముల శ్రీనివాస్ ఎస్ఐ తాజుద్దీన్ గుత్తి కోయగూడాలు ముసలమ్మ తొగూడెం .మోడ్యాల తో గూడెం చింతలపాడు. గుర్రాల బావిలో గూడెం ప్రజలకు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎముకలు కోరికే చలి నుండి అటవి గ్రామాల ప్రజలకు రక్షణ కల్పించడం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో దుప్పట్లు సామాగ్రి అందించడం జరిగిందని. గుడాలలో ఏమన్నా సమస్యలు నెలకొన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని రావాలని సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు భోగం సంతోష్ .శ్రీకాంత్. ప్రసన్న. అఖిల తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న బూత్ కమిటీలు

### బిజెపిఎన్నికల ఇంచార్జ్ వెంకటేశ్వర్లు

### ఎకగ్రీవంగా బిజెపి బూత్ కమిటీల ఎన్నిక

నెల్లికుదురుడిసెంబర్ 15 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని గ్రామాలలో స్థానిక ఎన్నికలకు బూత్ కమిటీలు సిద్ధంగా ఉన్నాయని భారతీయ జనతా పార్టీఎన్నికల ఇంచార్జ్ వల్లభువెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని మదనతుర్తి,మునిగలవీడు గ్రామాలలోఎన్నికల ఇన్చార్జ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదనతుర్తి గ్రామంలోని బూత్ నెంబర్ 151బూత్ అధ్యక్షులుగాగోపగాని శ్రీను,బూత్ కార్యదర్శిగామంగ వెంకన్న,మునగలవీడు గ్రామంలోని బూతు155 బూతు అధ్యక్షునిగా తూము శ్రీనివాస్, 154 బూత్ అధ్యక్షునిగా తుప్పతూరి యాకాంబరంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా సీనియర్ నాయకులుమాజీ ఎంపీపీ చల్వాారి వెంకన్న,సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ చీకటి మహేష్ గౌడ్,బిజెపి జిల్లా కార్యవర్గసభ్యులు చందు రాజు,ప్రభాకర్ రెడ్డి, శివ సాయి గౌడ్,రాసయాకి రెడ్డి,మహమ్మద్ ముస్తఫా,నల్లాని పాపారావు,బొబ్బల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పట్టాభి రామస్వామి దేవాలయ అర్చకులుగా గోవర్ధనం నరసింహచార్యులు

గణపురం రూరల్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులుగా గోవర్ధనం నరసింహచార్యులును నియమించినట్లు ఆలయ ధర్మకర్త జంగిలి శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం గ్రామస్థులు గ్రామ పెద్దల సహకారంతో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ వైష్ణవ సాంప్రదాయ ప్రకారం రేపు సోమవారం నుండి వేద పండితులు గోవర్ధనం నరసింహచార్యులును ఆలయ అర్చకులుగా నియమించి సోమవారం ఆలయ సంప్రోక్షణ, హోమం స్వామి వారి తిరుమంజన కార్యక్రమం నిర్వహించడం





జరుగుతుందని ఆలయ ధర్మకర్త జంగిలి శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం సోమవారం ఉదయం ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా ప్రారంభించనున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ గౌడ సొసైటీ అధ్యక్షులు మార్క కొమురయ్య గౌడ్, ఓరుగంటి కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి గల్లీ గల్లీలో రాళ్ళ పండుగ

**మొక్కుబడిగా మంత్రుల పర్యటన**

**ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల మీద ఉన్న శ్రద్ధ పనుల పై లేదు**

**ఇద్దరు మంత్రులు భూపాలపల్లికి వస్తే కనీస సమీక్ష చేసే పరిస్థితి లేదు**

**వట్టి చేతులతో వచ్చి, గట్టి మాటలు మాట్లాడారు**

**విలేకరుల సమావేశంలో భూపాలపల్లి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 15 మేజర్ న్యూస్:భూపాలపల్లి గల్లీ గల్లీలో రాళ్ళ పండుగ కొనసాగుతుందని మొక్కుబడిగా మంత్రుల పర్యటన జరిగిందనిప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల మీద ఉన్న శ్రద్ధ పనుల పై లేదని ఇద్దరు మంత్రులు భూపాలపల్లికి వస్తే కనీస సమీక్ష చేసే పరిస్థితి లేదని వట్టి చేతులతో వచ్చి, గట్టి మాటలు మాట్లాడారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శనివారం రాష్ట్ర మంత్రులు ఇద్దరు భూపాలపల్లి నియోజకవర్గానికి శంకుస్థాపన, ప్రారంభో త్సవాలకు రావడం సంతోషకరమని. భూపాలపల్లి వంటి మారుమూల ప్రాంతంలో భవిష్యత్తు తరాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుడదనీ, పేద విద్యార్థులకు వైద్య విద్య అందించాలనే సంకల్పంతో మెడికల్ కళాశాల ప్రారంభించి, కావాల్సిన అవసరాల కొరకు నిధులు కేటాయించి,పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు ఆరోగ్య శాఖ మంత్రి ఒక ప్రాంతానికి వచ్చే ముందు శాఖ పరమైన రివ్యూ చేసి లోపాలను గుర్తించి వాటిని మంజూరు చేయాలి కానీ వట్టి చేతులతో వచ్చి గట్టి మాటలు మాట్లాడి పోయారని విమర్శించారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు శిలాఫలకం వేశారని భూపాలపల్లి జిల్లా ఆసుపత్రిలో పది మంది డాక్టర్లు లేరు, సిటి ఎమ్మారై స్కానింగ్ లేదు,వెంటిలేటర్స్ ఇలాంటి వాటి పై రివ్యూ చేయాల్సి ఉండగా కనీసం వాటిని మంజూరు చేయాల్సింది పోయి ఏదో వచ్చామా వెళ్ళామా అన్నట్లు మందుల పర్యటన కొనసాగిందని ఎద్దేవా చేశారు. మీరు చెప్పిందల్లా వినడానికి భూపాలపల్లి ప్రజలేమి డుడు బసవన్నలు కాదని,మీ చేష్టలకు ఖచ్చితంగా ఎదురు దెబ్బ కొడతారని గండ్ర జోష్యం చెప్పారు.నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీ స్కూల్, కాలేజీ మంజూరు చేశారని. ప్రస్తుతం భూపాలపల్లి మైనారిటీ స్కూల్, కాలేజీ రెండు ప్రైవేట్ బిల్డింగ్స్ లో నడుస్తున్నాయని. అవి రెండు మా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల భవనాలని వెంటనే ఖాళీ చేయాలని అధికారులపై వత్తిడి చేస్తున్నారని ఆయన అన్నారు వసతులు లేక పిల్లలు ఇప్పటికే చాలా ఇబ్బందులు పడుతున్నారని మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే భూపాలపల్లి మెడికల్ కళాశాలలో వివిధ రాష్ట్రాల నుండి, సుదూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్న వారికి హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని గండ్ర డిమాండ్ చేశారు. కక్షపూరిత రాజకీయం మొత్తం భూపాలపల్లి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలపై చేస్తున్నారని కక్ష సాధింపు పై శ్రద్ధ తప్ప,ప్రజా సమస్యలపై లేదని అన్నారు. ఇంకా 4 సంవత్సరాల సమయం ఉందని,ప్రజలు మీకు ఒక్క అవకాశం ఇచ్చారు,ప్రజా శ్రేయస్సు పై దృష్టి పెట్టాలే తప్ప ఆర్భాటాల పై కాదని హితవు పలికారు నేను గతంలో ఎమ్మెల్యే గా ఉన్నపుడు ఒక్కటే శిలాఫలకం వేసి అన్నీ పనులను ప్రారంభించామని ఒక్క రూపాయి తెచ్చింది లేదు,కానీ గల్లి గల్లి కో రాళ్ళ పండుగ చేస్తున్నారని విమర్శించారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కారీతో కలిసి మాట్లాడి భూపాలపల్లి కి బైపాస్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని వారు బైపాస్ రోడ్డు మంజూరు చేస్తూ, భూసేకరణ పూర్తి చేస్తే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఈ బైపాస్ రోడ్డు పనులు ప్రారంభిస్తామని చెప్పడం జరిగిందని అన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులు ఆగి పోయాయని,మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే,భూసేకరణ చేసి బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబు ను కోరుతున్నా మన్నారు నేను గతంలో మైలారం సమీపంలో పుడ్ ఇండస్ట్రీ పార్క్ చేస్తామని అంటే ఈ రోజు ఉన్న ఎమ్మెల్యేనే నాడు అది ప్రజా అవసరాలకి కావాలని గగ్గోలు పెట్టి,మరి నేడు అక్కడ ఎటువంటి మౌళిక వసతులు లేని ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి శంకుస్థాపన చేశారని కానీ ఒక్క ఇండస్ట్రీ ఇక్కడికి రావాలంటే వారికి కావాల్సిన కనీస మౌలికసదుపాయాలు కరెంట్,నీరు, రోడ్డు పనులు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ ,ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్స్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు,జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగల మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ



చిట్యాల, డిసెంబర్ 15 మేజర్ న్యూస్: జనవరి 19న హైదరాబాద్ లో నిర్వహించే మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని దబ్బెట రవి, ఆధ్వర్యంలో బహిరంగ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల కొమురయ్య మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం పోరాడుతుందన్నారు. దండోరా ఉద్యమానికి దృడంగా ప్రజల్లో నిలబెట్టడానికి మేడి పాపన్న నాయకత్వంలో జాతి కోసం నిరంతరం పని చేస్తున్నారని చెప్పారు. జనవరి 19న హైదరాబాద్ లో జరిగే మాదిగల మహా గర్జనను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శీను, కాంపల్లి రాజు, అల్లూరి మురళి, అల్లూరి సాంబయ్య, గిన్నారపు, కనకం రాజయ్య, పుల్ల సారయ్య, పుల్ల భద్రయ్య, పుల్ల మురళి, గిన్నారపు పోచయ్య, పుల్ల రాజయ్య, పుల్ల దుర్గయ్య, మాసు సారయ్య, పుల్ల శైలెందర్, పుల్ల సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలు

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినకలెక్టర్లు,**

**అదనపు కలెక్టర్లు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 15, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉమ్మడి జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభయ్యాయి. పరీక్షా కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యాశారదాదేవి, వరంగల్ ,హనుమకొండ జిల్లాలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. అదేవిధంగా ములుగులో అదనపు కలెక్టర్ సంపత్ రావు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష ముగిసిన తరువాత పత్రాలను జాగ్రత్తగా భద్ర పరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని వారు ఆదేశించారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలన్నారు.



## విద్యార్థులకు రగ్గులు పంపిణి చేసిన ముస్లింలు



భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య:జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుతున్న నిరుపేద అనాధ పిల్లలకు ఉమ్మడి వరంగల్ జిల్లా అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ మహిళా ప్రతినిధులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ గా కలికోట శ్రీనివాస్



కాటారం,డిసెంబర్ 15 , మేజర్ సూర్య న్యూస్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రానికి చెందిన కలికోట శ్రీని వాస్ ను వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ గా నియమిం చారు. ఆదివారం రోజున తమిళనాడు రాష్ట్రం మదురై లోని తముక్కం ఫంక్షన్ హాల్ లో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నూతన అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇరుకుళ్ళ రామకృష్ణ కలికోట శ్రీనివాస్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. తమిళనాడు లోని మదురై లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అంగరంగ వైభవంగా జరిగింది.జాయింట్ సెక్రటరీ పదవి రావడంతో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ కు,సహకరించిన వాసవి నాయకులకు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ పదవి తో నా పై బాధ్యత ఇంకొంచెం పెరిగిందని కలికోట శ్రీనివాస్ పేర్కొన్నారు.వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలలో నా వంతుగా కృషి చేస్తానని తెలిపాడు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ లో ఉన్నత పదవి పొందిన కలికోట శ్రీనివాస్ ను పలువురు అభినందించారు.

# ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు





కమిటీ సభ్యులు సుశీల,తదితరులు పాల్గొన్నారు.

## పలు పూజా కార్యక్రమాలు, అన్నదానం

ఏటూరునాగారం,డిసెంబర్ 16( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం లో ఆదివారం ఉదయం నుండి దత్తాత్రేయ స్వామికి,బాబాకి పంచామృత అభిషేకాలు, ఆర్చన కార్యక్రమం దేవాలయం అర్చకులు ఎల్లాప్రగడ భాను ప్రకాశ్ శర్మ, చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, కమిటీ ఆధ్వర్యంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం హారతి తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం పలువురు సహకారంతో నిర్వహించారు. అలాగే అయ్యప్ప స్వామి మాలదారులకు భిక్ష కూడా ఏర్పాటు చేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు 2000 వేల మంది కి పైగా విచ్చేసి విజయవంతం చేశారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీష్, కోశాధికారి వెంకట్రావు, కమిటీ సభ్యులు అతికే సతీష్, నర్సింహా చారి,తిరుపతి, రమేష్ మహిళా




# వాలీబాల్ ఆటలో సత్తా చాటుతున్న చల్వాయి యువకులు

### కాకతీయ యూనివర్సిటీ జట్టు కు వడి రాజ్ కుమార్ ప్రాతినిధ్యం

### ఎస్సార్ యూనివర్సిటీ కోచ్ గా కన్నెబోయిన సతీష్ యాదవ్

గోవిందరావుపేట, డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): వాలీబాల్ ఆటలో అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన క్రీడాకారులను అందించిన ఘనత ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామానికి స్వంతంగా నేటికీ అదే ఒరవడిని కొనసాగిస్తుంది. ఈనెల 17 నుంచి 22 వరకు కేరళలోని త్రివేండ్రం లో జరుగు సౌజన్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్లో ఎస్సార్ యూనివర్సిటీ తరపున యూనివర్సిటీ కోచ్ గా చల్వాయి గ్రామాన్ని చెందిన కన్నెబోయిన సతీష్ యాదవ్ వ్యవహరిస్తున్నారు. కాగా కాకతీయ యూనివర్సిటీ తరపునుండి చల్వాయి గ్రామానికి చెందిన వడి రాజ్ కుమార్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండటం కేరళ వాలీబాల్ టోర్నమెంట్ లో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఒకరు కోచ్ గా మరొకరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో చల్వాయి గ్రామస్తులు ఇద్దరు క్రీడాకారులను అభినందిస్తున్నారు.










# ప్రజల వద్దకే ప్రజా ప్రభుత్వం



- మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి
- త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు
- ఆర్భాటాల కోసం తప్ప కౌశిక్ రెడ్డి చేసింది ఏమి లేదు
- ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలు తీర్చడంలో విఫలం

కమలాపూర్ డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు మన ఊరు-మన కాంగ్రెస్ కార్యక్రమాన్ని విజయవంతం కొనసాగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ఆయనే స్వయంగా ఇంటి ఇంటికి వెళ్లి తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం కన్నూరు గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రుణమాఫీ ,బోనస్ ఇచ్చి రైతులను ఆదుకున్నామని కమలాపూర్ మండల అభివృద్ధికి నిధులు కేటాయించామని ఎస్డిఎఫ్ నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించామని తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాల కోసం కృషి చేస్తున్నామన్నారు. త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శిస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి కావలసిన సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు.

### కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో..

అల్లు అర్జున్ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,థియేటర్ దగ్గర మహిళ మరణించినప్పుడు స్పందించని కౌశిక్ రెడ్డి ఇప్పుడు స్పందించడం విడ్డూరంగా ఉందని,పబ్లిసిటీ స్టంట్ కోసమే కౌశిక్ రెడ్డి డ్రామాలాడుతున్నారు అని ధ్వజమెత్తారు. ఎన్నడూ ప్రజా సమస్యలపై నోరు విప్పని కౌశిక్ రెడ్డి సినిమా హీరో అల్లు అర్జున్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. హుజురాబాద్ లో తన ఉనికి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని,దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డి కి లేదని మండిపడ్డారు. ఇలాంటి చిల్లర ఆరోపణలతో రాజకీయ పబ్బం గడుపుకునే కౌశిక్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తౌటం రవీందర్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, డైరెక్టర్లు జనగాని శివ కృష్ణ,సముద్రాల కృష్ణ,విజేందర్ ,తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాలసాని రమేష్, రాజీ రెడ్డి,పోడేటి బిక్షపతి, వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.







కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెకు

## ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

భూపాలపల్లి రూరల్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున పూర్తి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వారు దాదాపు 18 సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా 19600 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా వారి యొక్క న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలి కోరారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లలో చాలామంది పాఠశాల విద్య యొక్క మెరుగు కోసం మా నైపుణ్యాలు అందించారని తెలిపారు. దాంతోపాటు మాలో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. వారి స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని వారికి ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. విద్యాశాఖ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న వాళ్లు 10 సంవత్సరాలు, కొందరు 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని తక్షణమే వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వెంటనే రెగ్యులర్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు.

కన్నుల పండుగగా పూర్వ విద్యార్థుల

## ఆత్మీయ సమ్మేళనం



జఫర్ గడ్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ఆదివారం జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 2007-08 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఒకే దగ్గర చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా 14 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. వారంతా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వారు ప్రస్తుత జీవన స్థితిగతులు పంచుకుని, రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు సన్మానించారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రారెడ్డి, వెంకటాచారి, మధుసూదన్, జన్నయ్య, పద్మలత, నజియా, షర్మిల, శ్రీలత, ఫాషా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు



## ఘనంగా అయ్యప్ప స్వామి 18 మెట్ల పడిపూజ మహోత్సవం

జఫర్ గడ్, డిసెంబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెం బ్రహ్మారెడ్డి తన నివాసంలో అయ్యప్ప స్వామి 18 మెట్ల పడి పూజ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమానికి, బంధుమిత్రులు, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు స్వామి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ స్వాములు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. హర హర సుతుడు అయ్యప్ప స్వామి కీ వేదం మంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన, అయ్యప్ప స్వామి జోల పాటలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది, అనంతరం స్వాములకు, భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

హన్మకొండ ప్రతినిధి,డిసెంబర్ 15, మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ హనుమకొండ జిల్లా లో ఆదివారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి.ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఆదివారం ఎస్.ఆర్. ప్రైమ్ స్కూలు, కళాశాల, వరంగల్ పబ్లిక్ స్కూల్, మాస్టర్ జి డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో గల పరీక్షల కేంద్రాలను సందర్శించారు. పరీక్ష ముగిసిన తర్వాత జవాబు ( ఓ ఎం ఆర్) పత్రాలను జాగ్రత్త గా భద్రపరచాలని, సిబ్బంది అంతా పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తం గా ఉండాలి అని ఆదేశించారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్షకు హనుమకొండ జిల్లాలో మొత్తం 33006 మంది అభ్యర్థులకు గాను 16312 మంది హాజరు కాగా 16694 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు. ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.









## తెలంగాణ ఆర్టీసికి మంచి పేరు తీసుకరావాలి

### డిస్కస్ త్రోలో కాంస్య పతకం సాధించినన కండక్టర్ కె. సాగర్‌కు ఘన సన్మానం

పరకాల, డిసెంబర్ 15, సూర్య న్యూస్: ఇక ముందు కూడా ఎన్నో పథకాలు సాధించి తెలంగాణ ఆర్టిసి కి మంచి పేరు తీసుక రావాలని టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్, టిజి ఎస్ ఆర్టిసి ఎస్సీ , ఎస్టీ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు సోదా రామకృష్ణ లు అన్నారు. వైజగ్ లో జరిగిన ఆల్ స్టేట్స్ రోడ్ ట్రాన్స్ ఫోర్ట్ యూనియన్ ఆల్ ఇండియా నేషనల్ అథ్లెటిక్స్ పోటీలో డిస్కస్ త్రో పురుషుల విభాగంలో కాంస్య పతకం సాధించిన పరకాల ఆర్టిసి డిపోకు చెందిన కె. సాగర్ ను ఆదివారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వారు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో సెక్రటరీ ఆర్ ప్రసాద్, గోవర్ధన్ నాయక్, పి. సూరయ్య, ఓ. రవీందర్, ఎం. సునీత, ఏకే స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణాభివృద్ధే ప్రజాప్రభుత్వ లక్ష్యం



### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రేగొండ,డిసెంబర్15,మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ ప్రాంతాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న గ్రామపం చాయతీ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎంతగానో కృషి చేస్తుందని, నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ భవనాలు మౌలిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పది రోజులలో నర్సింగ్ కళాశాల భవనానికి, ఐదు కోట్ల రూపాయలతో మహిళ సమైక్యా భవనానికి శంకుస్థాపన చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఎన్ఎస్ఆర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య, పిఎసిఎస్ చైర్మన్



విజ్జన్ రావు, పున్నం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు ,కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ







**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన దేవాలయం**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప మాలధారణ భక్తులు**

**అయ్యప్ప మాలధారణ భక్తులకు బిక్ష, మహా అన్నదానం**

పరకాల, డిసెంబర్ 15, సూర్య న్యూస్: పరకాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అర్య వైశ్య మహా సభ జిల్లా కోశాధికారి శ్రీరాం రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల శరణు ఘోషలతో ఆలయం మార్మోగింది. అయ్యప్పస్వామికి పాలాభిషేకం, నేయాభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన అయ్యప్ప మాలధారణ భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి హనుమకొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్‌లకు ఘన సన్మానం



పరకాల ,డిసెంబర్ 15, సూర్య న్యూస్: పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగిన హనుమకొండ జిల్లా స్థాయి జూనియర్ బాలబాలికల కబడ్డీ సెలక్షన్ కమ్ వన్డే టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచినటువంటి మహమ్మద్ అబ్దుల్లా ఖాన్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీస్ ఖాన్ ఇటీవల బాధ్యతలు స్వీకరించి ప్రమాణస్వీకారం చేసి, పరకాలకు నూతనంగా విచ్చేసిన సందర్భంగా వారిని ఉమ్మడి పరకాల మండల ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మ కంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ పరకాల జోన్ అధ్యక్షులు పసుల రమేష్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు గూడెల్లి సదన్ కుమార్, గోవింద సురేష్, ఏకు దేవయ్య,ఏకు సుధాకర్, దుప్పటి సదయ్య, చెరుపెల్లి మొగిలి, కొప్పుల రాజమౌళి, చిర్ర రాజు తో పాటు కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.






# కూచిపూడి నృత్యం అన్విత సొంతం

**నృత్య కళ ను దైవంగా బావిస్తున్న చిన్నారి**



హన్మకొండ ప్రతినిధి డిసెంబర్15 మేజర్ న్యూస్(సూర్య): నృత్య కళ ను దైవంగా బావిస్తూ తన వయస్సు కు మించిన కళ ను ఆమె సొంతం చేసుకుని సమాజంలో గుర్తింపును సంపాదిస్తూ, తల్లిదండ్రుల గౌరవాన్ని తెచ్చిపెడు తున్న చిన్నారి నేరెళ్ళ అన్విత చేసే నృత్య కళ ను ఎవరైన మెచ్చుకొని తీరాల్సిందే అంటున్నారు నృత్య కళ కోవిదులు.తన బాధ్యతలతో పాటు కుటుంబ బారం మోస్తున్న తన తల్లి కృషి ప్రోత్సాహం తో అన్విత తన నృత్యం తో పలువురిని మంత్రముగ్దులను చేస్తుంది,అనడానికి నిలువెత్తు సాక్ష్యం టిటిడి కళ్యాణ మండపం లో జరిగిన శ్రీనివాస కళ్యాణ వేడుకల సందర్భంగా అన్నమయ్య సాహితి కళా వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో (కూచి పూడి)మయూరి నాట్య కళాక్షకళాక్షేత్రం తరుపున నేరెళ్ళ అన్విత కళ్యాణ వేడుకల్లో పాల్గొని పలువురి చూపరులను అకర్షించింది. సంబందిత వివలాల్లో కి వెళ్ళుతే నేరెళ్ళ అన్విత హన్మకొండ ప్రాంతానికి చెందిన నేరెళ్ళ గణేష్-ప్రత్యూష ల పుత్రిక చిన్నారి అన్విత ప్రస్తుతం కుండే అరుణ రాజు కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో మయూరి నాట్య కళాక్షేత్రం లో శిష్యరికంలో శిక్షణ పొందుతోంది.భవిష్యత్తులో జిల్లా రాష్ట్ర స్థాయి లో మరెన్నో బహుమతులు సాధించాలని పలువురు అభినందించారు.

# దేశానికి దిశా నిర్దేశం చేసేది యువతనే




### హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి యూత్ నియోజకవర్గ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ కు ఘణ సన్మానం

ఆత్మకూర్ ,డిసెంబర్ 15, (సూర్య న్యూస్): దేశానికి దిశా నిర్దేశం చేసేది యువతరమేని , యువశక్తి ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిమంద శ్యామ్, అధ్యక్షులు దొమ్మాటి కృష్ణ కాంత్, సంగెం మండల అధ్యక్షులు రమేష్ నాయక్, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, మండల ఉపాధ్యక్షులు సన్నీ, నాయకులు మంద వెంకటేష్, రామకృష్ణ, శ్రీకర్ మర్యాదపూర్వకంగా కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని కలిశారు. పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ నీ కమిటీ సభ్యులను శాలువతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతతోటే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉందని ప్రభుత్వం గుర్తించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువత ముందుండాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియచే బాధ్యత యువత తీసుకోవాలని అన్నారు. 10 సంవత్సరాలలో రాష్ట్రం దోపిడికి గురిందని,ప్రభుత్వ భూములు కబ్జా అయిన విషయాలను గడపగడపకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరకాలలో యూత్ కాంగ్రెస్ అభివృద్ధి గురించి చర్చించారు.

## భాధితునికి ఎల్వోసీ చెక్కు అందజేత



రేగొండ(గోరికొత్తపల్లి), డిసెంబర్15,మేజర్ న్యూస్ (సూర్య): గోరికొత్తపల్లి మండలానికి చెందిన భాదితునికి ఎంఎల్ఏ జీఎస్ఆర్ ఎల్వోసీ చెక్కు అందజేశారు. మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన గడ్డం స్వామిదాసు గత కొన్ని రోజులుగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా మెరుగైన చికిత్స నిమిత్తం వారికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 2.50లక్షల విలువైన ఎల్వోసి చెక్కును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సంధర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసీ ద్వారా ప్రాణదానం చేస్తున్నాయని, దరఖాస్తు చేసుకున్న కొద్ది గంటల్లోనే ఎల్వోసీతో చికిత్సా సహాయం పొందుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబాల చందు, బండి మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మకూర్, డిసెంబర్ 15,(సూర్య న్యూస్): మండలం లోని నీరుకుళ్ల గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల లో 2003-2004 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం గ్రామంలోని చెన్నకేశవ దేవాలయ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వవిద్యార్థులు బాల్య స్మృతు లను నెమరువేసుకున్నారు, 20 సంవత్సరాల తరువాత కలుసుకోవడం తో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు అప్పటి ఉపాధ్యాయులు, సమ్మయ్య, బ్రహ్మయ్య, సిద్ది రాజయ్య, లక్ష్మయ్య,వెంకన్న,నిర్మల దేవి, మాధురి దేవి లను పూర్వ విద్యార్థులు పూల గుచ్చాలు ఇచ్చి , శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్లుగా అర్షం రాజ్ కుమార్, పత్తిపాక చంద్ర శేఖర్, నరేష్, సి హెచ్ రాజు,నృతని రాజు, మహేందర్, రాధిక వ్యవహరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు చంద్రమౌళి, రాజి రెడ్డి, మధు రాజేష్ కన్నా, అనిల్ శ్రీకాంత్ నవత, మమత, శిరీష,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ప్రొఫెసర్ కన్నా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడే మిన్న.. రిటైర్డ్ వీసీ గోపాల్ రెడ్డి

## కన్న కలలను సహకారం చేసుకోవడానికి నిరంతరం శ్రమ పడాలి



ధర్మసాగర్ డిసెంబర్ 15 (మేజర్ న్యూస్) ప్రముఖ యూనివర్సిటీ ప్రొఫెసర్ కన్నా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గొప్పవాడని కాకతీయ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ విశ్రాంతం వైస్ ఛాన్సర్ వి. గోపాల్ రెడ్డి అన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపూర్ గ్రామంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 11వ వార్షికోత్సవ సందర్భంగా పాఠశాల చైర్మన్ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి ప్రాథమిక విద్య పాఠశాలలోనే తీర్చిదిద్దబడతాడని అందుకోసమై శ్రమించే ఉపాధ్యాయులు ఎంతో గొప్ప వారని ఆయన అన్నారు. తాను విసి గా ఉన్న సమయంలో చతిస్ ఘడ్ రాష్ట్రంలో పర్యటించిన సందర్భంగా మంచి ఉపాధ్యాయులు కావాలని తల్లిదండ్రులు కోరారని తెలిపారు. కానీ వారి పిల్లలు మాత్రం విద్యను అభ్యసించాలి ఉన్నత చదువులు చదవాలని కోరారు తప్ప వారి పిల్లలను మాత్రం ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దదానికి ముందుకు రాలేదని అన్నారు. విద్యార్థికి ప్రాథమిక దశలోనే లక్ష్యాలను నిర్ణయిస్తామని అయితే చిన్నతనంలో నేర్చుకున్న విద్య చివరిదాకా ఉంటుందని అన్నారు. అన్ని దానాల కన్నా విద్యా దానం మిన్న అనే నానుడి ప్రకారం చదువు నేర్చుకున్నవాడు ఎప్పుడు చెడిపోడని ఆయన గుర్తు చేశారు. ఇంతింతై వటుడింతై అన్న సందర్భంగా హైదరాబాద్ నగర ప్రాంతం తర్వాత డిపిఎస్ పాఠశాల అనుమతి కోసం ఢిల్లీకి వెళ్లినప్పుడు అక్కడ విద్యాశాఖలో పనిచేస్తున్న పలువురు చారిత్రక వరంగల్ పట్టణాన్ని దాని పరిసరాలను గమనించి డిపిఎస్ వరంగల్ కు మంజూరు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. పాఠశాల గౌరవ అధ్యక్షునిగా ఉంటూ పాఠశాల అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడం తనకెంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు. నేడు పాఠశాల రాష్ట్రంలో నాలుగవ స్థానంలో ఉందని దేశ మొత్తంలో 47 వ స్థానంలో ఉందని ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి అన్నారు. తండ్రి రాజిరెడ్డి తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్య అందించే దిశలో డిపిఎస్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ రవికిరణ్ రెడ్డి, వైస్ చైర్మన్ రాకేష్ రెడ్డి లు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల చదువులకు తల్లిదండ్రులే ప్రథమ గురువులని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు లక్ష్యాలు నిర్ణయించి ఆ దిశలో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిస్తారని అన్నారు. డిపిఎస్ పాఠశాల విద్యార్థులు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు గా మన ముందుకు రానున్నారని అన్నారు. ప్రస్తుతం మన విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, న్యాయవాదులుగా, నావెల్ ఆఫీసర్లుగా, చార్టెడ్ అకౌంటెంట్ లు గా,సైంటిస్టులుగా అనేక రంగాల్లో ముందంజలో ఉన్నారని వారు తెలిపారు.మన విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు, సోషల్ మీడియాకు దూరంగా ఉన్నట్లయితే ఉన్నత స్థానాల్లో చూడగలుగుతామని తల్లిదండ్రుల ఉద్దేశించి వారు మాట్లాడారు. నేడు సోషల్ మీడియాతో అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ వయసు సరిపోని చిన్న పిల్లలకు మొబైల్స్ ఇవ్వరాదని వారు సూచించారు. నిద్రలేమి ద్వారా అనేక రుగ్మతలు వస్తాయని వారు తెలిపారు. డిపిఎస్ విద్యార్థులు అమెరికాలోని నాసాను సందర్శించారని రాబోయే రోజుల్లో మంచి విద్యార్థులను తీర్చిదిద్దడంలో డిపిఎస్ పాఠశాల ముందు ఉంటదని వారు తెలిపారు. మన విద్యా వ్యవస్థలో ప్రావీణ్యతతో కూడిన విద్యను అందించడం అన్ని పాఠశాలకు సాధ్యం కాదని మన పాఠశాల సమకూర్చుకున్న వసతులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల సంగీత కచేరి, నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇన్నారెడ్డి అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథులుగా డాక్టర్ రాజిరెడ్డి, విశిష్ట అధ్యక్షులుగా ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి, పాఠశాల చైర్మన్ రవి కిరణ్ రెడ్డి, వైస్ చైర్మన్ రాకేష్ రెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ డ్రైనేజీ నిర్మించాలి




**- వీధిలైట్లు ఏర్పాటు చేయాలి**

**- ఇంటింటి సర్వేలో**

**సిపిఐ(ఎం) డిమాండ్**

మరిపెడ,డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో పేర్కపోయిన పలు గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) గ్రామపంచాయతీ అధికారులను కోరింది. ఆదివారం సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సర్వే బృందం సభ్యులు మాల గూడెం,పాత బజారు,ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను గుర్తించారు. గ్రామానికి ఐమాక్స్ లైటింగ్ వచ్చిన తర్వాత పలు కాలని, తండాలలో సందు బజార్లలో ఉన్న వీధిలైట్లను గత కొన్ని నెలల నుండి వీధిలైట్లు పట్టించుకోకుండా దాటి వేస్తున్నారని బృందం సభ్యులు దృష్టికి పలు కాలనీవాసులు తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో 4,5 వార్డులలో సరైన డ్రైనేజీ లేకపోవడంతో ఇండ్లలో ఉన్న నీరు బయటకు వచ్చి రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని తెలిపారు.ఈ వార్డులలో పర్మినెంట్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదని పలు తండాలకు చెందిన గిరిజనులు తెలిపారు.500 రూపాయల గ్యాస్ సబ్సిడీల కోసం దరఖాస్తు చేసిన నేటికీ సబ్సిడీ తమ అకౌంట్ లో పడటం లేదని ఆవేదన చెందారు.వికలాంగులకు, వృద్ధులకు,వితంతువులకు ఆసరా పింఛన్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెంటనే పింఛన్ ఇవ్వాలని వారు కోరారు.గ్రామంలో మంచినీటి బావిలో అల్లం బ్లీచింగ్ పౌడర్ క్లోరిన్ బిల్లలు వేయాలని కోరారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల నాయకులు జిన్నా లచ్చయ్య,గ్రామశాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, నాయకులు నందిపాటి వెంకన్న,ఎర్ర వెంకన్న,జిన్న మాధవి,సుజాత,స్థానికులు అనపర్తి ఉపేందర్,జిన్నా ఉపేంద్ర సోమయ్య,తీగల శ్రీను,ఎల్లమ్మ,లలిత,బిక్షం, నందిపాటి కాంతమ్మ, తదితరులు ఉన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు





**కేక్ కట్ చేసిన ఝాన్సీ రెడ్డి**

**అన్నదానం కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ యువ నాయకులు తూనం శ్రవణ్ కుమార్**

తొర్రూర్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య జరిగిన వేడుకకు ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి చైర్మన్ తిరుపతి రెడ్డి కి తినిపించారు.అనంతరం తొర్రూర్ మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ధూనం రోజా ప్రభుదాస్ కుమారుడు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తూనం శ్రవణ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి .ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.సామాజిక సేవకు సంబంధించిన అంశాలు, అన్నదాన ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సమాజానికి సేవ చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉండాలని చెప్పారు.ఈ వేడుకలో మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు. సంతోష్, తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ చెవిటి సధాకర్ మరియు పలువురు స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 2వ విడత గొర్ల పంపిణీ కై నగదు బదిలీ 2 లక్షల రూపాయలు అమలు చేయాలి



### జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య.

### గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 19 చలో హైదరాబాద్ కరపత్రాల ఆవిష్కరణ.

తొర్రూరు రూరల్ డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని.. గత ప్రభుత్వ హయాంలో మొదటి విడత పంపిణీలో జరిగిన అవకతవకలకు అవినీతికి తావు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేసే విధంగా హామీని అమలు చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు కొమ్మనబోయిన యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలో జీఎంపీఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడు ఎద్దు ఐలయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకై ధర్నా కరపత్రాల ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ డిసెంబర్16 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాలలో గొర్ల పెంపకం దారుల సమస్యలు పరిష్కారానికి అసెంబ్లీలో గొర్ల పంపిణీ కై ప్రత్యేక చర్య తీసుకొని నగదు బదిలీ ద్వారా అమలు చేయాలన్నారు. అవినీతి సాకుతో రెండో విడత గొర్రెల పంపిణీ చేయకుండా రెండేండ్ల తర్వాత కట్టిన డీడీలను తిరిగి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని విమర్శించారు. అప్పులు తెచ్చి డీడీలు కట్టిన గొల్ల కురుమలు ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ ప్రమాదాలలో ప్రతిరోజు వందలాది గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గొర్రెలు మేకలు అన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే నట్టల మందు మరియు తదితర మందులను సరఫరా చేయాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీ లబ్ధిదారుల వ్యక్తిగత ఎకౌంట్లలోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని... నగదు బదిలీ చేస్తేనే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. రెండో విడత పంపిణీ చేస్తానన్న హామీని తక్షణమే ప్రభుత్వం నగదు బదిలీ హామీని అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని లేని యెడల ఇందిరా పార్కు వద్ద ధర్నానే కాదు రానున్న రోజుల్లో గొల్ల కురుమల అందరిని ఐక్యం చేసి ప్రజాభవన్ ముట్టించడానికి కూడా వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో చర్లపాలెం సొసైటీ అధ్యక్షులు గజ్జి మల్లయ్య, ఎద్దు మహేష్, గాజు చంద్రశేఖర్, గజ్జి యాకయ్య, తండ నరేష్, గజ్జి బీమయ్య, గజ్జి మురళి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 18 వ వార్డులో సిపిఐ జెండా ఎగరాలి





### -సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు సిపిఐ ఎన్నికల సన్నాక సమావేశం నేడు షికార్ ఖాన్ గడ్డలో సిపిఐ 18వ వార్డు కన్వీనర్ రేషపల్లి నవీన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో 18 వ వార్డులో సిపిఐ జెండా ఎగిరేస్తామని అన్నారు, త్వరలో జరుగునున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మెజార్టీ వార్డుల్లో సిపిఐ జయ భేరి మోగిస్తునట్టు తెలిపారు మహబూబాద్ మున్సిపాలిటీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభ్యర్థులను మెజార్టీ వార్డుల్లో ప్రజలు గెలిపించాలని వారు కోరారు, గత బిఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలో ప్రజల పక్షాన పోరాడింది సిపిఐ మాత్రమే అన్నారు నాడు పన్నుల భారం మోపినప్పుడు సిపిఐ ఉద్యమించిందని పిలుపునిచ్చారు, మున్సిపాలిటీ లో ఇటు ప్రజాక్షేత్రంలో సిపిఐ అనునిత్యం మానుకోట పట్టణ ప్రజల కోసం ఉద్యమిస్తుందని తెలిపారు, అనంతరం జరిగిన సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశంలో బి విజయసారథి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాలను డిసెంబర్ 26న జయప్రదం చేయాలని తెలిపారు 100 సంవత్సరాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ఈ దేశంలో ఒక్కటే అన్నారు డిసెంబర్ 29న అమరజీవి ధర్మన్న వర్ధంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తోట విజయ్ తలారి వెంకటేశ్వర్లు, వర్ధంతులను జయప్రదం చేయాలన్నారు దేశంలో ఈ వంద సంవత్సరాల నుండి ప్రజల కోసం పోరాడిన మొనగాడి పార్టీ సిపిఐ అని అన్నారు, రాబోతున్నటువంటి కాలంలో ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి పెరుగు కుమార్ రేషపల్లి చింతకుంట్లవెంకన్న వెలుగు శ్రవణ్ కేదాసు రమేష్ చిదిరాల జ్ఞానేశ్వర్ తోట రాజకుమారి నాగేల్లి యాకమ్మ మాలోతు రవీందర్ ఆబోతు అశోక్ జలగం ప్రవీణ్ వంకాయలపాటి చిరంజీవి మంద శ్రీను దేశ పల్లి తరుణ్ బాదావత్ సురేష్ కిషోర్ అనిల్ పాల్గొన్నారు

## గుండెపోటుతో యువకుడు గుగులోతు నరేందర్ మృతి



దేవరుప్పుల డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన దేవరుప్పుల మండలంలోని పెద్దతండ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుగులోతు నరేందర్ (26) గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. అందరితో సుపరిచితుడుగా ఉండే నరేందర్ మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాగా అతనికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

### కాంగ్రెస్ యువజన నాయకుడు నరేందర్ మృతి పార్టీకి తీరని లోటు నరేందర్ పార్థివదేహానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పెద్దతండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన నాయకుడు గుగులోతు నరేందర్ (26) శనివారం రాత్రి గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు టిపిసిసి సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారాయణ నాయక్, మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. వారి వెంట పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు దరావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు బోనగిరి యాకస్వామి, దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు పులిగిళ్ళ వెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ నల్ల సత్యనారాయణ, గుగులోతు రాజేందర్ సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్, మండల, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ తాటికొండ రాజయ్య



ధర్మసాగర్ డిసెంబర్ 15 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండల కేంద్రంలో చెందిన మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పరామర్శించారు. ఆదివారం ధర్మసాగర్ మండల కేంద్రంలో బొడ్డు సోమయ్య సంవత్సర క్రితం మృతి చెందాడు ఆయన గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను డాక్టర్ రాజయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కోఆర్డినేటర్ లాల్ మహమ్మద్, నాయకులు బొక్క. దయాకర్, మాచర్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్ళ పల్లికి అంబులెన్సు

### హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

### మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్ల పల్లి డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) దశాబ్దాల కాలంగా మొగుళ్ళ పెల్లి మండలలోని మారుమూల పల్లెలకు ఏదైనా సమస్య తలెత్తితే చిట్యాల,రేగొండ అంబులెన్సును ఆశ్రయించేవారు. సరైన సమయంలో అంబులెన్స్ సేవలు అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొగులపల్లి మండలానికి అంబులెన్స్ తీసుకొస్తానని మాట ఇచ్చి అంబులెన్స్ కేటాయించడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేశారు.భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ల పల్లి మండలానికి ప్రభుత్వం నుండి మంజూరు నటువంటి 108 అంబులెన్స్ ని శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ఆస్పుటల్ లో హెల్త్ మినిస్టర్ దామోదర్ రాజనర్సింహ, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జెండా ఊపి 108 అంబులెన్స్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ, 108 ప్రోగ్రాం మేనేజర్ శివ కుమార్, 108 భూపాలపల్లి డిస్ట్రిక్ట్ మేనేజర్ మెరుగు నరేష్ , శీలపాక రాజు, సత్యనారాయణ, సదయ్య తో పాటు మండల నాయకులు ఆకుతోట కుమార్ స్వామి, తక్కలపల్లి రాజు, చిట్యాల మార్కెట్ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా వైనాల భద్రయ్య.

### మీడియా కన్వీనర్ గా కంచర్ల ప్రశాంత్



మొగుళ్ళపల్లి డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళపల్లి మండల ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆర్.ఎం.పి పి.ఎం.పీ ల వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ తెలిపారు,ఆదివారం మొగుళ్లపల్లి మండల ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎంపీక మొగుళ్ళపల్లి మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రెసిడెంట్ కత్తి సంపత్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలరాజ్ లు పాల్గొని నూతన కమిటీ వివరాలను ప్రకటించారు. మొగుళ్ళపల్లి మండల అధ్యక్షునిగా వైనాల భద్రయ్య ప్రధాన కార్యదర్శి గా అజయ్ కోశాధికారి గా చందు వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవీందర్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజకుమార్ ఉపాధ్యక్షులుగా రంజిత్ మరియు సుభాష్ మీడియా కన్వీనర్ డాక్టర్ ప్రశాంత్ జే.ఏ.సీ నెంబర్ గా చాట్ల రవీందర్, ప్రచార కార్యదర్శి గా శ్రీనివాస్ మరియు శ్రీకాంత్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్, జేఏ.సి. నెంబర్ తిరుపతి, మండలంలోని వైద్య సీనియర్ మిత్రులు మరియు గ్రామీణ వైద్య మిత్రులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% అభ్యర్థులు
- కేంద్ర పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వై.వి రావు,మండల ఎన్నికల ఇన్చార్జ్ గాదె రాంబాబు



మరిపెడ,డిసెంబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):బిజెపిని గ్రామీణ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని,కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఉమ్మడి వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వై. వెంకటేశ్వరరావు,మరిపెడ మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ రాంబాబు అన్నారు.ఆదివారం మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో నిర్వహించిన పార్టీ బూత్ స్థాయి సన్నాక సమావేశానికి వారు హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపిని ఆదరిస్తారని అన్నారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో బిజెపి ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని, పట్టణ ప్రాంతాల్లో స్థిరంగా ఉన్న బిజెపిని గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, నరేంద్ర మోడీ నేతృత్వంలో పేద ప్రజలకు అందిస్తున్న స్కీములను కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలన్నారు. గడచిన పదేళ్లలో బిజెపి హయాంలో దేశం ప్రపంచానికే పెద్దన్న లాగా ఎదిగిందన్నారు.ప్రధానంగా దేశానికి వెన్నెముకైన రైతులకు మోడీ ప్రభుత్వం చేస్తున్న లాభాన్ని వారికి వివరించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నో పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్నాయని ప్రజలకు తెలియజేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరిపెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి బిజెపి అభ్యర్థులు బరిలో నిలిచి ఉండాలని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి ఓటు బ్యాంకు ను పెంచుకుంటూ తన ఉనికిని చాటుకుంటుందన్నారు. అందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు పాటుపడాలని సూచించారు. అనంతరం మండలంలోని అన్ని బూతుల నుంచి బిజెపిలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్టోజు గంగాధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్,సుధాకర్ నాయక్, హుస్సేన్ నాయక్, సాయికుమార్,బి.సక్రు,రవి, జి వెంకన్న, సతీషు,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# కొత్త గూడ లోఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన





## భూక్య జంపన్న ఆధ్వర్యం లో జిల్లా అందత్వ నివారణ సంస్థ, ఫీనిక్స్ జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



కొత్తగూడ డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)శంకర కంటి ఆసుపత్రి,జిల్లా అందత్వ నివారణ సంస్థ ఫీనిక్స్. జంపన్న చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ములుగు వారిఆధ్వర్యంలోఆదివారం రోజున ఉచిత కంటి వైద్య శిబిరంనుకొత్త గూడ మండల కేంద్రంలోని మండల పరిషత్,ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంకు కొత్తగూడ గంగారం మండలాల గ్రామాల నుండి 300 మంది హాజరయ్యారు.ఈ శిబిరా నికి పెద్దఎత్తున వృద్ధులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి చూపు, ఇతర సంబంధిత సమస్యల తో బాధపడుతున్న 100 మందికి గాను అందులో 77 మంది ని సర్జరీ నిమిత్తం, ఉచిత ఆపరేషన్ కోసం హైదరాబాదులోని నానక్ రామ్ గూడా ,లోగల శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులలో పంపించారు. ఈయొక్క వైద్య శిబిరం విజయవంతం కు పూర్తి సాయ సహకారాలు అందించిన మండల నాయకులకు ప్రజలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ మెంబెర్ జంపన్న మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజాసేవే మా లక్ష్యం అని ఈ సందర్భంగా అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరం ను ములుగు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు,గంగారాం మండల అధ్యక్షులు ఈర్ప సూరన్న,మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి బానోతు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోష రాణి వెంకటేష్, సాదిరెడ్డి పెల్లి ఎంపిటిసి ననబోతుల స్వప్న లింగన్న యాదవ్ మొండ్రాయి గూడెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ వైస్ చైర్మన్ మధుయాష్కీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సందెల విజయ్ కుమార్

కాజీపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ వైస్ చైర్మన్ మధు యాష్కి పుట్టినరోజు సందర్భంగా కాజీపేట మండలంలోని మడికొండ ప్రాంతానికి చెందిన 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ హైదరాబాదులోని మధు యాష్కి ని కలిసి అతనికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతాలమ్మ సమేత మొదలయ్య సహిత ఈరమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం



కాజీపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడి గ్రామం 62వ డివిజన్ లో గల శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య సహిత ఈరమ్మ తల్లి మొదటి సంవత్సర వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాలడుగుల ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొని మడేలేశ్వర స్వామి వారికి ముక్కుల సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇన్నారెడ్డి, చిలకపాటి శివ, సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రంగు సుధీర్, బి. రామకృష్ణ, సోమేశ్వర్, రజక సంఘం కమిటీ సభ్యులు పాలడుగుల సదానందం, హరికిషన్, ఉపేందర్, అనిల్, అశోక్, పూర్ణచందర్, సాయిదీప్, ప్రసాద్, నాగరాజు, రజక సంఘం పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాలలో చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న బెల్టు షాపులను తొలగించాలి






కొత్తగూడ డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య) ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ కొత్తగూడ గంగారం మండలాల నిర్మల జనరల్ బాడీని స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కల్తీ వెంకన్న అధ్యక్షతన నిర్వహించి, స్థానిక సెంటర్లో నినాదాలతో కూడుకున్న ప్లే కార్డ్స్ తో ధర్నా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బట్టు చైతన్య పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో చట్ట వ్యతిరేకంగా నడుపుతున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల భారీ నుండి యువతను కాపాడాలని, గుట్కా అంబార్ పాన్ మసాలాలనునియంత్రించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యం గంజాయి డ్రగ్స్ పేరుతో యువతను పెడమార్గం పట్టిస్తూ పాలకవర్గ ప్రభుత్వాలు వ్యాపారాలు చేస్తూ లక్షల కోట్లు గడిస్తున్నారని అన్నారు. సమాజ మార్పు కోసం బాధ్యతాయుతంగా ఉండవలసిన యువత నేడు దుర్ వ్యసనాల మూలంగా పెడదారి పడుతున్నారని వారు అన్నారు వెంటనే ప్రభుత్వాలుఅరికట్టాలనిడిమాండ్ చేశారు. అనంతరం కొత్తగూడ గంగారం నూతన మండల కార్యవర్గాన్ని ఎన్నుకోవడంజరిగింది. అధ్యక్షులు: ఈసంరామస్వామి,ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి ప్రభాకర్ తో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులనుఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది. ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం, గట్టి సురేందర్, యాదగిరి యుగంధర్,పసునూరి రాజమల్లు, మద్దెల వెంకటేష్, కాసర్ల నాగేష్, గట్టి సతీష్,గణేష్, ఐలబోయిన నరేష్,తదితరులు పాల్గొన్నారు.కాజీపేట డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడి గ్రామం 62వ డివిజన్ లో గల శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య సహిత ఈరమ్మ తల్లి మొదటి సంవత్సర వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పాలడుగుల ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొని మడేలేశ్వర స్వామి వారికి ముక్కుల సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇన్నారెడ్డి, చిలకపాటి శివ, సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రంగు సుధీర్, బి. రామకృష్ణ, సోమేశ్వర్, రజక సంఘం కమిటీ సభ్యులు పాలడుగుల సదానందం, హరికిషన్, ఉపేందర్, అనిల్, అశోక్, పూర్ణచందర్, సాయిదీప్, ప్రసాద్, నాగరాజు, రజక సంఘం పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణం నందు గ్రూప్ 2 ఎగ్జామ్ కు పకడ్బందీ ఏర్పాట్లు

### క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అధికారులు

తొర్రూరు డిసెంబర్15 సూర్య మేజర్ న్యూస్తొర్రూరు పరీక్ష కేంద్రాలకు అంతరాయం కలగకుండా చర్యలు మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ స్మార్ట్ వాచీలు అంటే వస్తువులతో రాకూడదని కేంద్రాల వద్ద 144 సెక్షన్ వివరించడంతోపాటు జిరాక్స్ సెంటర్లను కూడా మూసివేయలన్నారు విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తాగునీరు వైద్య శిబిరాలు అందుబాటులో ఉండే విధంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేలా తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ 2 ఎగ్జామ్స్ ఏర్పాటు చేయడం జరిగిందిఎగ్జామ్ హాల్ లో క్యాండిడేట్ బయోమెట్రిక్ ద్వారా ఫోటో మరియు ఎడమ వేలు ముద్ర కుడివేలు ముద్రలు తీసుకున్నారు గ్రూప్ 2 ఎగ్జామ్ ఫస్ట్ పేపర్ మరియు సెకండ్ పేపర్లను ఈరోజు అభ్యర్థులు పూర్తి చేసినారు పరీక్ష సమయంలో పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారు



### ఎమ్మెల్యే గండ్ర ఆశీస్సులు

### మొగుళ్ళపల్లికి 108 సేవలు



మొగుళ్ల పల్లి డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులతో మొగుళ్ళపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులోకి వచ్చాయని, గత కొన్నేళ్ళుగా మొగుళ్లపల్లి మండల ప్రజలకు 108 సేవలు అందుబాటులో లేని కారణంగా మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేవారని, మరికొందరు ఆర్థికలేమిటో ప్రాణాలను కోల్పోయేవారని, దీంతో మండల ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొగుళ్ళపల్లి మండల ప్రజల మీద ఉన్న ప్రేమతో 108 అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తెచ్చారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శనివారం రోజు భూపాలపల్లిలో జరిగిన మంత్రుల పర్యటనలో 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. కాగా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ధర్మసాగర్ లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



ధర్మసాగర్ డిసెంబర్ 15 (మేజర్ న్యూస్) కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వడంతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని జిల్లా ఎస్సీ మోర్చ కార్యదర్శి దాసరి సదానందం అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. హనుమకొండ జిల్లాలో కాజీపేటలో వన్దే భారత్ కోచ్ ఫ్యాక్టరీ, కోచ్ ఓవర్ ఆయిలింగ్ యూనిట్ మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల కలలను సహకారం చేశాడని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన 40 సంవత్సరాల నుండి ఈ ఫ్యాక్టరీ కాజీపేటకు వస్తుందని ఎదురుచూశామని ఎట్టకేలకు కోచ్ ఫ్యాక్టరీ కి కేంద్ర ప్రభుత్వం మంజూరు ఇవ్వటంతో ఈ ప్రాంత ప్రజలు అనేక మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతోపాటు వరంగల్ జిల్లాలోని మామునూరు ప్రాంతంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు, టెక్స్టైల్ పార్కులు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల మన్ననలు చూర గొన్న ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి నేతలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల సంపత్, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి దాసరి సదానందం, చిలక విజయరావు, పెల్లి సుభాష్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సాంద్ర మధు, మండల మాజీ అధ్యక్షులు వెంకట శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాముల విజయ్, పూల శ్రీను,నాగవెల్లి గోపి, గాజ వెంకటేష్ శ్యాంసుందర్, చిలక కిరణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## మీరేనా! మేము ఆడించగలం. చిన్నారినీ ఎత్తుకొని ఆడిస్తున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్.



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 15, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగు తున్న సందర్భంగా తక్షశిల సెంటర్లో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకున్నది. గ్రూప్ 2 పరీక్ష రాసే ఒక మహిళ తన చిన్నారిని పరీక్ష హాల్లోకి తీసుకువెళ్లడానికి వీలు లేకపోవడంతో మేమున్నామంటూ అక్కడే డ్యూటీలో ఉన్న టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, తన సిబ్బంది కలిసి ఆ పాపను తమ చేతుల్లోకి తీసుకున్నారు.అనంతరం పాప తల్లి నిర్భయంగా గ్రూప్ 2 పరీక్ష రాయడానికి వెళ్ళింది. ఆ మాతృమూర్తి పరీక్ష రాసి వచ్చేంతవరకు ఈ పాపను మహిళా పోలీసులు, సీఐ పెండ్యాల దేవేందర్ ఆడించారు. ఈ సంఘటన చూసి అక్కడున్న ప్రజలు టౌన్ పోలీసులను అభినందించారు.

## మొగుళ్ళ పల్లిలో ఘనంగా పూర్వ విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మొగుళ్ల పల్లి డిసెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో 2007-2008 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వారియొక్క మధుర జ్ఞాపకాలను అనుభవాలను పంచుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి హాజరు ఐన ఉపధ్యా యులకి విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, శ్రీలత, జయశ్రీ, ఇమ్మానుయేల్, మూగరాజు కుమార్ , భద్రయ్య లతో పాటు విద్యార్థులు రంపిస రాజు, తిప్పారపు సురేందర్, చాట్ల నరేష్, రమేష్, బత్తిని రాజు, సుమలత, శ్రీలత, పుష్ప రాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రేయన్స్ పుట్టినరోజు వేడుకలు




వరంగల్ టౌన్, డిసెంబర్ 15, ఏనుమముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్ లో ఆదివారం దిగ్గోజు అక్షయ్ - జోష్నా దంపతుల కుమారుడు శ్రేయన్స్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ నగర్ గ్రామ పెద్దలు హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్, కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొత్తపల్లి యాదగిరి, ఈర్ల రాజు కోశాధికారి కర్రు రాజేందర్ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు బొల్లం రవి, ఓర్సు అంజయ్య, చెరుకు హరిబాబు, ఉబిది సారంగం, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి.



కొత్తగూడ డిసెంబర్ 15(మేజర్ న్యూస్ (సూర్య) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్17నహైదరాబాదులోజరుగు మహాధర్నాలో జయప్రదంచేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం రోజున కొత్తగూడ మండల కేంద్రం లో జీపీ కార్మికులతో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా అయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు.సంవత్సరకాలంగా ప్రజా పరిపాలన సాగించామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల మొదటి తారీకున గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. పెరిగిన జనాభా దృష్టిలో పెట్టుకొని అదనపు సిబ్బందిని నియమించి పని భారాన్ని తగ్గించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ప్రతి కార్మికుడికి పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రవి డిమాండ్ చేశారు. ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులకు డిమాండ్లను వినతిపత్ర రూపంలో తెలియజేశామని డిసెంబర్ 17 తర్వాత ప్రభుత్వం స్పందించకపోతే కార్మిక వర్గం కఠినమైన నిర్ణయం తీసుకోక తప్పదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో %ఖజ×% జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు ప్రసంగిస్తూ మహబూబాబాద్ జిల్లా నుండి గ్రామపంచాయతీ కార్మికులు అత్యధిక సంఖ్యలో ఈ ధర్నా కు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతూ అశోక్,మిడతపల్లి రవి, మల్యాల బిక్షపతి,చిర్రబోయిన కుమారస్వామి, చిర్రబోయినరవి,సోల్లెటి కవితచింత యాకయ్య, చింత సంజీవ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎంకే ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎంపీ,మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు, మున్నూరు కాపు అగ్ర నాయకులు..



కేసముద్రం,డిసెంబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలో నిర్మించిన ఎంకే కన్వెన్షన్ హాల్ (మున్నూరు కాపు ఫంక్షన్ హాల్) ను ఎంపీ వద్దిరాజు,మాజీ ఎంపీ హనుమంత రావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ కుమార్, నన్నపనేని నరేందర్, బానోతు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,మాజీ ఛైర్మన్ వీరమల్ల తదితరులు పలువురు మున్నూరు కాపు ప్రముఖులతో కలిసి ఆదివారం ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీ వి. హనుమంత రావు మాట్లాడుతూ..ప్రధాని నరేంద్రమోడీ ఓబీసీనని చెప్పుకోవడమే తప్ప ఒరగబెట్టిందేమీ లేదని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేయకపోవడం తీవ్ర విచారకరమని అన్నారు.గత ప్రభుత్వాలు కులగణన ఎందుకు చేయలేదని అడుగుతున్న మోడీ, ఇప్పుడు అధి కారంలో ఉన్న ఆయనే చేయొచ్చు కదా అని ప్రశ్నించారు.ప్రాంతాలు,రాజకీయాలకు అతీతంగా మనం పరస్పర సహకారంతో ముందుకు సాగినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని స్పష్టం చేశారు.బీసీలలోని ఇతర కులాల వారితో సఖ్యతగా మెలగడం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంద న్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ...తనకు ఎన్నో పనులు ఉన్నప్పటికీ ఎంపీ వద్దిరాజు, శాసనసభ్యులు గంగుల ఆహ్వానించడంతో ఇక్కడకు రావడం జరిగిందన్నారు.మారుమూలన ఉన్న ఒక మండల కేంద్రంలో పెద్ద ఫంక్షన్ హాలు కట్టడం,ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం,ఈ సందర్భంగా బంధువులందరిని కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వేర్వేరు పేర్లతో పిలువబడుతున్నా మున్నూరు కాపు,తెలగ, కాపులు,బలిజ,తూర్పు కాపులంతా ఒకటేనని ప్రాంతాలకు అతీతంగా మన సంఘటిత శక్తిని నిరూపించుకోవలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే గంటా చెప్పారు.భవిష్యత్ మనదేనని,రాజకీయాలను శాసించే రోజులు తప్పకుండా వస్తాయని శ్రీనివాసరావు ధీమా వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన కేసముద్రం మున్నూరు కాపు సంక్షేమ సంఘానికి రూ.5లక్షలు విరాళంగా అందజేశారు.ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో మున్నూరు కాపు నాయకులు 9మంది ఎమ్మెల్యేలు ఉంటే,అదే ఇప్పుడు ముగ్గురు మాత్రమే ఉన్నారన్నారు. మన జనాభా గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ రాజ్యాధికారం దక్కకపోవడం శోచనీయమన్నారు.అవసరమైన ప్రతి సందర్భంలో మన సంఘటిత శక్తిని చూపుద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి విశిష్ఠ అథితిగా హాజరైన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ..మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగుతున్నామని చాటి చెప్పడానికి ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమమే మంచి ఉదాహరణ అన్నారు. మనం రూపొందించుకున్న బైలా ఇతర కుల



సంఘాలు కూడా మార్గదర్శనంగా తీసుకున్నాయని వివరించారు.ఈ ఫంక్షన్ హాలును ఇంత మంచిగా నిర్మించడం, ప్రారంభోత్స వానికి పెద్ద సంఖ్యలో హాజరవ్వడం రెండు తెలుగు రాష్ట్రాల చెందిన మన బంధువులకు ఆదర్శనీయమన్నాడు.మున్నూరుకాపులమైన మనం రైతు బిడ్డలం,పది మందికి అన్నం పెట్టే వాళ్లం, సాయపడేవాళ్లమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.పవన్ కళ్యాణ్ మాదిరిగా మన సంఘటిత శక్తిని నిరూపించుకుందామని, అవసరమైన ప్రతి సందర్భాన్ని సద్వినియోగం చేసుకుందామని ఎంపీ రవిచంద్ర చెప్పారు. బీసీలలోని ఇతర కులాల వారితో స్నేహభావాన్ని పెంపొందించుకుంటూ రాజ్యాధికారం వైపు వడివడిగా అడుగు లేద్దామని పిలుపునిచ్చారు.ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తమ వద్దిరాజు కుటుంబం సాయపడిందని,అవసరమయితే ఇక ముందు కూడా తోడ్పాటు అందిస్తామని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నన్నపనేని నరేందర్, బానోతు శంకర్ నాయక్, మున్నూరుకాపు ప్రముఖులు వీ.ప్రకాష్, సీ.విఠల్,కొండా దేవయ్య, సర్దార్ పుటం పురుషోత్తమ రావు,రౌతు కనకయ్య, పారా నాగేశ్వర్ రావు, దిండిగాల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ,దుర్గం రవీందర్, ఆకుల గాంధీ,డాక్టర్ బీఎల్ఏన్ పటేల్,ఆకుల రజిత్,మరికల్ పోత సుధీర్ కుమార్,కొత్త సీతారాములు తదితరులు హాజరై ప్రసంగించారు. కేసముద్రం మున్నూరు కాపు సంక్షేమ సంఘానికి రౌతు కనకయ్య లక్షా పదివేల రూపాయలు విరాళంగా అందించారు. మంగళవాయిద్యాలు,వేద పండితుల మంత్రోచ్ఛర ణాలు,హెూమం,పూజలతో ఫంక్షన్ హాల్ ప్రారంభోత్స వం ఘనంగా జరిగింది.మున్నూరుకాపు సంఘం కేసముద్రం శాఖ ప్రముఖులు చందా గోపి, కమటం స్వామి,సింగంశెట్టి ఏకాంతం తదితరులు అతిథులకు పుష్ప గుచ్ఛాలిచ్చి శాలువాలతో సత్కరించారు, జ్ఞాపికలు అందించారుఈ సందర్భంగా వేదికపై ప్రముఖులంతా చేయిచేయి కలిపి అభివాదం చేస్తూ మున్నూరుకాపుల ఐక్యతను చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నీలం శ్రీనివాస్,ప్రధాన సలహాదారులు తుంపిల్ల శ్రీనివాస్,రావుల మురళి, దామర కొండ ప్రవీణ్, గనె యాదగిరి,మండల అధ్యక్షులు కమటం శ్రీనివాస్, ఆకుల సుధాకర్, పాల శ్రీనివాస్,సుందర్ వెంకన్న,నూకల వెంకటేశ్వర్లు,ముత్యాల శివకుమార్,మామిడి శోభన్ బాబు,కమటం పెద్ద స్వామి, దళ్వాయి శ్రీనివాస, తోట నాగయ్య పిన్ని రాము, కొంతం శ్రీనివాస్, ఆరుద్ర శ్రీనివాస్, రావుల వెంకన్న, మాసాడి శ్రీనివాస్, కమటం శ్రీధర్ తో పాటు పలువురు మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి






## బాధిత కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ

దేవరుప్పుల డిసెంబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల జాన్సీ రాజేందర్ రెడ్డి. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్, కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మడిపెల్లి యాకయ్య వీరు రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం సాయంత్రం వారి కుటుంబాలను వేరువేరుగా సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పులిగల్ల వెంకన్న జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ నాయకులు ఆవుల సురంజన్ రెడ్డి ఓడపెల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి దావెర అనిల్ మోలుగూరి రమేష్ ఉప్పుల ఉప్పలయ్య రతన్ జీ ఓడపెల్లి పుల్లయ్య జక్కుల గంగరాజు నీలారపు వెంకన్న పులిపంపుల భాస్కర్ పులిగిల్ల వెంకన్న సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు మాసంపల్లి సాత్విక్ లోడంగి అశోక్ పులిపంపుల భాస్కర్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు మాసంపల్లి